నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 23. 2024 | www.navatelangana.com

తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి పై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం తాహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి పై సస్పెన్షన్ వేటు పడింది. ఓ భూదాన్ భూమి కేసు విషయంలో శనివారం హైదరాబాదులోని సిసిఎల్ఏ లో విచారణ నిమిత్తం హాజరు కావలసి ఉంది.ఆయన వెళ్లకుండా డిప్యూటీ తహసీల్దార్ రాజీవ్ రెడ్డిని పంపించడం జరిగింది. దీంతో ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మీటల్ తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తు.విచారణకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహించిన తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి పై సస్పెన్షన్ వేటు వేశారు.

లోకిరేవులో ఉచిత వైద్య సేవలు



నవతెలంగాణ- నవాబుపేట

నవాబు పేట్ మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో నిర్వహించిన సత్య సాయి సేవా సమితి వనస్థలిపురం హైదరాబాద్ వారు నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయ్యింది.ఈసందర్భంగా గ్రామంలో సుమారు 160 మంది గ్రామస్తులు ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సేవలు చేసి కావలసిన మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ సురేందర్,డాక్టర్ ఉపందర్,రాణి నారాయణ దివ్య కార్యక్రమ నిర్వాహకులు సందీప్ గౌడ్,మల్లేష్ గౌడ్,నవాబు పేట్ మాజీ, యంపిపిశ్రీనివాస్,సురేష్ గౌడ్.లోకిరేవు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడంలో ' జేకే ట్రస్ట్ '

• జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి





నవతెలంగాణ నవాబుపేట

నవాబుపేట మండల కేంద్రానికి సంతకు వచ్చే (అంగడి) ప్రజల కొరకు జేకే ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడవ వారం ఉచిత భోజనాలు విజయ వంతంగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే తమ ట్రస్ట్ సేవా కార్యక్రమంలో భాగమని తెలిపారు. కార్యక్రమంలో జేకె ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు మండల సీనియర్ నాయకులు నిరంజన్ కాంగ్రెస్ నాయకులు కమ్మరిశ్రీకాంత్ చారి, దేవరకొండ రఘు, జోగు చందు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా వేడుకలు జరుపుకోవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా దేవి శరన్నవరాత్రులు జరుపుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ్ భవన్ (దయానంద విద్యా మందిరం)లో ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న దేవి శరన్నవరాత్రులను ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. మొన్న జరిగిన వినాయక చవితి పండుగను ఎంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందో అదే స్ఫూర్తితో రానున్న దసరా నవరాత్రులను కూడా అంతే ఘనంగా జరుపుకుందామన్నారు. ఉత్సవాల యొక్క పవిత్రత కు ఏమాత్రం భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ఏ ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం, జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్.మురళీధర్ రావు, రవికుమార్, మోహన్ యాదవ్, కే.రామచంద్రయ్య, బురుజు సుధాకర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, జి నాగేశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, గౌలి వెంకటేష్, బుట్ట వేదవ్రత్, ముత్యం స్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో మట్టి రోడ్డు



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సహకారంతో హస్నాపూర్ గ్రామం పోతులమ్మడుగు తాండ రోడ్డుకు మట్టి వేయించినట్లు కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం డాక్టర్ల తో వర్షానికి దెబ్బతిన్న రోడ్డుపై మట్టి పోసినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంకాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి ,, తిరుపతయ్య ,బురాన్ చేంద్రయ్య ,టీచర్ రవినాయక్, గ్రామ పెద్దలు నాయకులు తండా నాయకులు గంగారాం హెంల చిన్న రాములు రాములు మేస్త్రి హన్మంతు పాల్గొన్నారు.

గురుకులం ఉపాధ్యాయరాలికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నవతెలంగాణ-మహమ్మదాబాద్

ప్రజాకవి కాళోజీ,భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ,తెలంగాణ సాహిత్య దిగ్గజం ఆచార్య పాకాల యశోదరెడ్డి జన్మదినల మాసం పురస్కరించుకొని ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మహిళా సాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో,ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయ పుంస్కారాల ప్రధానోత్సవం 2024 కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ నంచర్ల గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయిని శ్యామల సేవలకుగాను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్యులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రముఖ రచయిత డాక్టర్ రాయారావు సూర్య ప్రకాష్ రావు,ప్రముఖ కవయిత్రి వీణారెడ్డి,ఉమ్మడి మహబూబ్ జిల్లా పూర్వ విద్యాశాఖ అధికారి విజయ కుమార్, పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ వంగీపూరం శ్రీనాథ్,మహిళ సాహిత్య సాంస్కృతిక సంస్థ సమన్వయకర్త వనజా గార్ల చేతుల మీదుగా అందుకున్నారు.ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సంగీత ఉపాధ్యాయురాలు శ్యామలను సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటి అధికారులు, నంచర్లగురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రముఖులు అభినందించారు.



నకిలీ విత్తనాలతో రైతులకు నష్టం

• పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు
• ఏపుగా పెరిగింది కంకి మాత్రం లేదు



నవతెలంగాణ-బాలానగర్

ఖరీఫ్ సీజన్లో రైతులు విత్తనాలుసాగు చేయడానికి జొన్న విత్తనాలు తెచ్చి సాగు చేయగా విత్తనాలు మొలకాయి ఏపుగా పెరిగాయి కంకి మాత్రం లేదు.మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామంలో దళిత రైతు రెండు ఎకరాల పొలంలో విత్తనాలు సాగు చేశారు.విత్తనాలు మొలిచి వేపుగా పెరిగి జొన్న కంకి రాకపోవటంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆలోచనలో పడ్డారు. మోసం చేసిన వ్యాపారుల పైన కేసులు నమోదు చేయాలని ఆ రైతులు కోరారు.

బీజేపీ విధానాలను అడ్డుకోవాలి

• ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జిల్లా మహాసభలు
• అమరుల అడుగుజాడల్లో నాయకులు
• గ్రామ శాఖలు మొదలుకొని జిల్లా మహాసభల దాకా
• కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం
• ఏచూరి మరణం భారతదేశానికి తీరని లోటు



ఏచూరి మరణం తీరని లోటు

టీ.సాగర్ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం ప్రజాతంత్ర లౌకిక వాదులకు తీరని నష్టం.ముఖ్యంగా భారతదేశంలో దూసుకొస్తున్న మత తత్వ విధానాన్ని అడ్డుకునే సమయంలో ఆయన మరణం విచారకరం.దేశంలోనే ప్రజాధరణ కలిగిన వ్యక్తులలో ఏచూరి ప్రథమ వరసలో ఉంటారు.బతికి ఉన్నంతకాలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన ఆయన చనిపోయిన తర్వాత కూడా ఆయన దేహాన్ని ఎయిమ్స్ కు ఇవ్వడం ఆయనకే సాధ్యపడింది. మతోన్మాదం ప్రజా వ్యతిరేక విధానాలు అమలవుతున్న తరుణం లో ఆయన మరణం పూడ్చలేనిది.ప్రతిపక్ష పార్టీలను నాయ కులను కూడకట్టడంలో ఆయనకు ఆయనే సాటి. దేశంలోనే కాదు అంత ర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వస్తున్న సంక్షోభాలను సైతం ఆయన పరిష్కరించేవారు. పార్ల మెంటు బయట లోపల అనేక ప్రజా సమస్యలను ప్రస్తా వించి పరిష్కారాన్ని కనుగొన్న ఏకైక నాయకుడు. ఆయన స్ఫూర్తి త్యాగం మనకు దిశా నిర్దేశంగా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ 37వేల కోట్లు చేయాల్సి ఉండగా రూ. 26 కోట్లు బడ్జెట్లో పెట్టి 16 కోట్లు మాత్రమే మాఫీ చేయడం దారుణం.జూన్లో చేయాల్సిన రైతు భరోసా నిధులు సెప్టెంబర్ చివరిదాకా చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు హామీలను అమలు జరిగే దాకా. ఉద్యమించాలి.

రాజ్యాంగం సెక్యులరిజంను కాపాడాలి

రాజ్యాంగం ఫెడరలిజం సెక్యులరిజమును కాపాడాలి. దేశంలో సన్మానత్వాన్ని నెలకొల్పే బహత్తరమైన బాధ్యత మనపై ఉంది. అలాంటి బాధ్యతను నెరవేర్చడంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేసేది లేదు.

ఆర్ వెంకట్రాములు
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

ఈ దేశంలో లౌకిక ప్రజాతంత్ర విధానాలకు గొడ్డలి పెట్టుగా మారిన బీజేపీ విధానాలను అడ్డుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి **వర్గ సభ్యులు టీ సాగర్** అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తి లో ఇప్పటికే ఆహ్వాన సంఘం ఏర్పడగా నాగర్ కర్నూల్ మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించిన మహాసభల ఆహ్వాన కమిటీలు ఏర్పడ్డారు.సభలు జరిగే పట్టణంలో కార్మికులు కర్షకులు ఆ ప్రాంత ప్రజలు పడుతున్న బాధలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి ప్రజలను చైతన్యవంతం చేసే పనిలో ఉన్నారు. ఎన్నికలకు ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీటిని అందజేయాలని కోరుతున్నారు. మతోన్మాద చర్యలను వెనక్కి నెట్టి లౌకిక విధానాలను కాపాడుకోవాలని ,ఆ దిశగా ప్రజలు చైతన్యం చేయాలని పిలుపునిస్తున్నారు. ఈ దేశంలో లౌకిక ప్రజాతంత్ర విధా నాలకు గొడ్డలి పెట్టుగా మారిన బీజేపీ విధానాలను అడ్డుకో వాలని పిలుపు నిస్తున్నారు. రుణమాఫీ రాష్ట్రంలో కొందరికే జరిగిందని అర్హులందరికీ రుణమాఫీ జరగాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం తప్ప 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు గ్యాస్ రుణమాఫీ పాక్షికంగానే అమలయ్యాయని అంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ఆహ్వాన సంఘం సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కురుమూర్తి దీప్లానాయక్ ప్రశాంత్, కడియాల మోహన్ చంద్రకాంత్ ,పద్మ ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన గని ఏచూరి

ఈ దేశానికి పీడిత తాడిత ప్రజానీకానికి. దారి దీపం లాంటిది మధ్య లేకపోవడం బాధాకరం. ప్రాజెక్టుల ద్వారా భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించడం మొదలుకొని ఈ దేశంలో మతతత్వ విధానాలతో ప్రజాతంత్ర విధానాలను మంట కలుపుతున్న బీజేపీకి వ్యతిరేకంగా ఆయన చేపట్టిన ఉద్యమం అభినందనీయం. ఒకే భాష ,ఒకే మతం ,ఒకే సంస్కృతి అనే నినాదంతో బహుళ సంస్కృతులు ఉన్న మన దేశంలో మత రంగును పులుముతున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వాంక శక్తులు ప్రతికటించాలి.

కిల్లె గోపాల్, జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా బాధితులు ఎవరైనా ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధానంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) పీడిత తాడిత సామాన్య ప్రజలకు దారిదీపంగా నిలుస్తోంది.ఎన్నికలకు ముందు ఓట్ల కోసం వచ్చే నాయకులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఆందోళనకు కార్యకర్తలను సిద్ధం చేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు సమాయ తమవుతుంది.అక్టోబర్ చివరి వారంలో జరిగే జిల్లా మహాసభలకు మొదట గ్రామ మండల సభలను పూర్తిచేసుకుని జిల్లా మహాసభలను విజయవంతం చేయ దానికి కార్యకర్తలు ఉద్యమ నాయకులు సిద్ధమవుతున్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలకు చుట్టేందుకు శ్రీకారం చూడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలను చేయాలని మహా సభల సందర్భంగా నాయకులు పిలుపునిస్తున్నారు.





మినీ ఇండియాలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భిన్న సంస్కృతులు కలిగిన అనేకమంది ఇక్కడ పనిచేస్తున్నారు. అందుకే. జడ్చర్లను మినీ ఇండియా గా పిలుస్తారు. మరి ముఖ్యంగా జాతీయ రహదారి సమీపంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టు రైల్వే స్టేషన్,వ్యవసాయ మార్కెట్ డిగ్రీ కళాశాల తో పటు హైదరాబాదుకు అతి సమీపంలో ఉంది. అందుకే మహబూబ్‌నగర్ జిల్లా మహాసభలను ఇక్కడ జరుపుకుంటున్నాం.నైజాం కాలంలో విసినూరు దేశ ముఖ్‌ను గడగడలాడించిన ఎర్రజెండా. పోరాట వార సత్వం మహాసభల నుంచి ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడతాం.

ఏ రాములు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి మహబూబ్ నగర్

మహిళా సాహిత్య సంస్థ సేవలు అభినందనీయం

• ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
• ఘనంగా సాహితీ పురస్కారాల ప్రధానం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ సేవలు అభినంద నీయమని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్' భవన్ లో ప్రజాకవి కాళోజీ, డాక్టర్ పాకాల యశోదారెడ్డి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం తోపాటు ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారిత పెంపొందించే సంస్థల్లో ఈ సంస్థ అగ్రస్థానంలో ఉందని అన్నారు. డాక్టర్ పాకాల యశోధారెడ్డి తెలంగాణ యాసలో అద్భుతమైన రచనలు చేసి ఈ పాలమూరు జిల్లాకు తలమానికంగా నిలిచారని అన్నారు. విశిష్ట అతిథి ఆచార్య మసన చెన్నప్ప మాట్లాడుతూ అనంతమైన భాషవిజ్ఞానగని పాకాల యశోధారెడ్డి తెలంగాణ కవులను వెలుగులోకి తీసుకొచ్చారని అన్నారు. బానిసత్వ శృంఖలాల నుంచి విముక్తి కల్పించుటకు కాళోజీ ఉద్యమం అనిర్వచనీయమని అన్నారు. డాక్టర్ నలవోలు నరసింహరెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాతలు గురువులు అని అన్నారు. ప్రముఖ ఆంగ్ల రచయిత డాక్టర్ వంగీపురం



శ్రీనాథాచారి మాట్లాడుతూ సమయస్ఫూర్తి, తెలివి, విజ్ఞానంతో సమాజ ప్రగతి కోసం ప్రతిక్షణం పోటీపడే ఉపాధ్యాయుల వల్ల భావి భారత భవిష్యత్ తోపాటు సమకాలీన సమాజం వర్ధిల్లుతుందన్నారు. అనంతరం కాళోజీ పురస్కారాన్ని డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావుకు, పాకాలా యశోధారెడ్డి పురస్కారాన్ని కె. వీణారెడ్డిలకు అందజేశారు. అదే విధంగా 25 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ, లక్ష్మణ్ గౌడ్, గన్నోజు శ్రీనివాసాచారి, రావూరి సూర్యనారాయణ, కృష్ణకుమార్, మూర్తి శ్రీదేవి, డాక్టర్ చీదెళ్ల సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో క్రీడలకు పెద్దపీట

• రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ. జితేందర్ రెడ్డి
• ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ఎన్నిక



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నట్లు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ, జితేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత పదళ్లలో రాష్ట్రంలో క్రీడలను మరిచిపోయారని అన్నారు. క్రీడలకు పెద్దపీట వేదామంటూ కేసీఆర్ ను నేను అడగడం జరిగిందని, కాని ఆయన పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.375 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడలు జరగాలనే ఉద్దేశంతో సీఎం కప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చేనెల 2న సీఎం కప్ ప్రారంభమవుతుందని, 21వ తేదీ నుంచి నెలరోజులపాటు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక క్రీడాపాలసీ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ క్రీడల్లో రాజకీయాలు చేయ కూడదన్నారు. క్రీడలకు బంగారు రోజులు రానున్నాయని అన్నారు. చక్కటి ప్రణాళికతో క్రీడల అభివృద్ధికి పనిచేద్దామని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడా కారుడని, ఆయన హయంలో క్రీడలను అభివృద్ధి చేసుకుందామన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీవైఎస్ఓ ఎస్.శ్రీనివాస్, న్యాయవాది మనోహర్ రెడ్డితోపాటు ఆయా క్రీడాసంఘాల ప్రతినిధులు లక్ష్మీకాంత్ రాథోడ్, కె. రాములు, అమరేంద్రరాజు, శరత్ చంద్ర, శ్యాంసుందర్ గౌడ్, సురేష్ చందర్, చెన్న వీరయ్య, రాంచందర్, శ్రీనివాసులు, బాబు లాల్, ఎల్.రవికుమార్, ఖాజాబాన్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ఎన్నిక

"అనంతరం ఉమ్మడి జిల్లా ఓలింపిక్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు రాష్ట్ర పరిశీలకుడిగా హాజరైన సతీష్ గౌడ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా ఏపీ జితేందర్ రెడ్డి, అధ్యక్షుడిగా ఎన్పీ. వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా కురుమూర్తిగౌడ్, కోశాధికారిగా ఉమామహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జాకీర్ ఆర్.రంగారావు, విలియం, రజనికాంత్ రెడ్డి, జగన్ మోహన్ గౌడ్, బి. నర్సింహులుతోపాటు పలువురికి సయుక్త కార్యదర్శులుగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నవాబుపేట తహసీల్దార్ బదిలీ



నవతెలంగాణ- నవాబుపేట

నవాబుపేట మండల తహసిల్దార్ నాన్య నాయక్ దేవరకద్ర మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో దేవరకద్ర తహసీల్దార్ శ్రీనివాసులు నవాబుపేట తహసిల్దార్‌గా నియమితులయ్యారు. నూతన తహసిల్దార్ శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టనునట్లు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

3 నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

• విజయవంతనికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
• ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బిల్ల కంటి హరిబాబు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సెప్టెంబర్ 3 నుండి నిర్వహించే 54వ తేదీ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్ల కంటి హరిబాబు కోరారు. ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆభరణలో ఆర్యవైశ్య మహిళా సిండికేట్ సభ్యులతో నిర్వహించిన సమావేశానికి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.3న జిల్లా కేంద్రంలోని మార్కెట్ శివాలయం నుండి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు ఆర్యవైశ్య సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తొమ్మిది రోజులపాటు ఆలయంలో అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పూజలు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని మూడున నిర్వహించే శోభాయాత్ర అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని వివరించారు. అమ్మవారిని 3న బాల త్రిపుర సుందరి 4న మహాలక్ష్మి 5న గాయత్రి మాత 6న అన్నపూర్ణాదేవి 7న లలితాదేవి 8న కాత్యాయని 9న సరస్వతీదేవి 10న దుర్గాదేవి 11న మహిషాసుర మర్ధిని 12న రాజరాజేశ్వరిమాతగా అలంకరించడం జరుగుతుందని వివరించారు. ప్రతిరోజు ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణతో పాటు సాయంకాల పూజా కార్యక్రమాలు అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొత్త బలరాముడు, సూరంపల్లి రాధాకృష్ణ ,డివి నారాయణ ,హకీం కిషోర్, నీలకంఠం సోమిశెట్టి శేఖర్,కంచర్ల శ్యామ్ భరత్, నందు మహిళా సభ్యులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణానికి రూ.10లక్షల విరాళం



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలోని పాండురంగస్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎం.రఘునాథ్‌రెడ్డి రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఆదివారం ఆయన ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి, మునుముందు గ్రామంలో చేపట్టనున్న మంచి కార్యక్రమాలకన్నిటికీ తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం పాండురంగ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రఘునాథ్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ఆలయ పూజారి శ్రీధర్ జోషి, ఆలయ కమిటీ సభ్యులు మనోహర్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, నరసింహ రెడ్డి, ప్రతాపరెడ్డి, ఆనంద్ గౌడ్, గడ్డం భీమన్న, కురుమూర్తి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మెఘారెడ్డి



నవతెలంగాణ-పెబ్బేరు

మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జైపాల్ రెడ్డి కూతురు జన్మదిన వేడకకు ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, సత్యశిలారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ రాములు, శివకుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ఇంద్రానగర్, అంబేద్కర్‌నగర్, వినాయక్‌నగర్‌లో ప్రతిష్టించిన గణనాథులను ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా లడ్డూల వేలం నిర్వహించి అందంగా అలంకరించిన వాహనాలపై వినాయక విగ్రహాలను ఉంచి పట్టణంలో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయి ద్యాల మధ్య యువకులు, చిన్నారుల నృత్యాలు చేస్తూ బాణాసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గీత కార్మిక విభాగం చైర్మన్ నాగరాజ్ గౌడ్, ఆయా మండపాల నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

- హాజరు కానున్న ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-మదనాపురం

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యా ర్డులో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కు లు, మహాలక్ష్మి పథకం మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీఓ ప్రసన్నకుమారి తెలిపారు. ఆదివా రం వారు విలేఖరులతో మాటాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని లబ్ధిదారులు, అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

నేడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక

నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత మండలంలో సోమవారం నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొననున్నట్లు అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేజీ.మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

శుభకార్యక్రమాల్లో.. కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-వీపనగండ్ల

కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం జరిగిన ఉమ్మడి మండలంలోని కొప్పునూరు గ్రామానికి చెందిన ఎండి.హసనుద్దీన్ మేనకోడలు వివాహ వేడుకకు కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పగడాల శ్రీనివాస్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ భూజల చంద్రకళ సురేష్ రెడ్డి ఆహ్వాన మేరకు కోట్ల, లోకేష్‌రెడ్డి కూతురుజన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సూర్యవంశం, వెంకటస్వామి, చిన్నారెడ్డి, సుధాకర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వైద్యుడికి అర్చకుల సన్మానం

నవతెలంగాణ- పెబ్బేరు



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వనపర్తి జిల్లా వైస్ ప్రసిడెంట్‌గా ఎంపికైన పెబ్బేరుకు చెందిన సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుడు భరత్‌కుమార్‌రెడ్డిని ఆదివారం దూప దీప నైవేద్యం జిల్లా కిమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా దూప దీప నైవే ద్యం అధ్యక్షుడు లక్ష్మీకాంతాచార్యులు, నటరాజ్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు..

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన మోతే రాములును ఆదివారం ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు సిరివాటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ఎడవల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మోతే రాములును మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడంపై ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డికి బేడ బుడగ జంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇ కార్యక్రమంలో అచల గురు ఆశ్రమ కమిటీ సభ్యులు మోతే సుధాకర్, మాణిక్ ప్రభు, దత్తాత్రేయ, మోతే జ్యోతిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయ పార్టీలపై ఏచూరి ముద్ర

- రాజ్యాంగ పరిరక్షణ, బీజేపీని నిలువరించడమే ఏచూరికి నివాళి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- ఏచూరి తెలుగువాడు కావడం గర్వకారణం :రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- చట్టాల అమలులో సీతారాం కీలక పాత్ర : ఎస్.వీ.కే కార్యదర్శి, మాజీ ఎడిటర్ ఎస్.వినయ్ కుమార్
- అంచలంచెలుగు ఎదిగిన నేత : ఎమ్మెల్యే మేఘారెడ్డి



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు, హాజరైన నాయకులు



నవతెలంగాణ- వనపర్తి

ప్రపంచమంతా పర్యటించి పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి దేశ రాజకీయ పార్టీలపై ఆయన చెరగని ముద్ర వేశారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ అధ్యక్షతన నిర్వహించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య వక్తగా చెరుపల్లి సీతారాములు పాల్గొని ప్రసంగించారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి రాజకీయాలలో మార్క్సిస్టు మేధావి అని అన్నారు. ఆయన మంచి రచయితగా, కాలమిస్టుగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంతో గుర్తింపు పొందారని, ఆ గుర్తింపుతోనే చట్టసభల్లోను ప్రపంచవ్యాప్తంగానూ దేశ ప్రజల సమస్యలపై సరళమైన భాషలో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసేవారన్నారు. ఆయన పుట్టింది మద్రాసులో అయినప్పటికీ, పెరిగింది మాత్రం హైదరాబాదులోనే అని తెలిపారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఢిల్లీలో గడపడంతో విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు ఆయన ప్రసంగానికి ముగ్ధులయ్యేవారని తెలిపారు. ఆయన ప్రసంగాలన్నీ ఎంతో ఆసక్తిగా విషయాన్ని గ్రహించేలా ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వాల తీరును వివరించేవారని తెలిపారు. విశాఖపట్నంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు వచ్చిన సందర్భంగా ఆయన ఉపన్యాసానికి రాష్ట్ర కార్యవర్గమంతా ఎంతో ఆసక్తితో ఎదురు చూసిందని గుర్తు చేశారు. చిన్న, పెద్ద ధనికా పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరితోనూ చిరునవ్వుతో పలకరిస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపేవారని తెలిపారు. ఆయనతో కలిసి పనిచేయడం మంచి అనుభూతితో పాటు ఆనందాన్ని కలిగించేదని తెలిపారు. రామాయణం, భాగవతం, మహాభారతం, బైబిల్ ఇలా అన్ని రకాల గ్రంథాలను చదివే వారిని, ఏదైనా ప్రశ్న వస్తే సూటిగా సమాధానం చెప్పి మెప్పు పొందే వారన్నారు. రాజకీయాలలోకి ప్రవేశించాక కమ్యూనిస్టులతో పాటు లౌకిక వాద రాజకీయ పార్టీలన్నిటితోను స్నేహశీలిగా, మృదుస్వభావిగా వ్యవహరిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించేలా, చట్టాలను పకడ్బందీగా అమలు చేయించడంలోనూ ఆయన పాత్ర కీలకంగా ఉండేదని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగాన్ని కాపాడాలన్న అంశంపై ఎప్పుడు నాలుగు విషయాలను గుర్తు చేసేవారని తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరల్ విధానం - కేంద్ర రాష్ట్రాల బంధంపై కీలకమని చర్చ పెట్టేవారన్నారు. రాష్ట్రాల విభజన అంశంలోనూ తెలంగాణ ఆంధ్ర అంశంపై అప్పటి ప్రభుత్వాన్ని ముక్కుసూటిగా నిలదీశారని తెలిపారు. దేశంలో వర్గం, కులం రెండు కళ్లలాంటివని, వాటిని ఎప్పుడు సమన్వయంతో ముందుకు సాగేలా చూడాలని చెప్పేవారన్నారు. ప్రభుత్వాలు ధరలు పెంచినప్పుడల్లా సామాన్యునికి సైతం అర్థమయ్యేలా ప్రసంగించే వారిని, ఆయన రచనలు కూడా ఆ విధంగానే చైతన్యపరిచేవని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ టైంలో కాంగ్రెస్ సుందరయ్య వంటి వారితో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. ఆయన జాతీయ కార్యదర్శి అయ్యాక ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. బీజేపీ అన్ని రంగాల్లోకి వ్యాపించిందని దాని విధానాలను చొప్పించబడ్డాయని కాబట్టి దాన్ని ఓడించడంతోపాటు అన్ని రంగాల్లో ఒంటరిని చేయాలని నిత్యం ఏచూరి చెప్పేవారని తెలిపారు. ఇవన్నీ చేయాలంటే కమ్యూనిస్టులు బలోపేతం అవడంతో పాటు చటసభల్లోనూ ప్రాతినిధ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పేవారని తెలిపారు. గత ఎన్నికల్లో ఇండియా కుటమిని ముందుకు నడిపించడంలో ఏచూరీ కీలకపాత్ర పోషించారని, కాంగ్రెస్ లౌకిక పార్టీలను ఒక తాటిపైకి తెస్తూ బీజేపీకి సీట్లను తగ్గించడంలో నైతిక విజయం సాధించామని చెప్పారు. పార్లమెంటులో శతకోటీశ్వరులు పెరిగారని ఇది మంచి పరిణామం కాదని ఏచూరి ఏనాడో గుర్తించారని గుర్తు చేశారు.

తెలుగు వారు కావడం గర్వకారణం



రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి తెలుగువారు కావడం మనకు గర్వకారణమన్నారు. సీతారాం ఏచూరి రాష్ట్రంలో ఎస్ఎస్‌ట్లో నేషనల్ లెవెల్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారన్నారు. జేఎన్‌ఈలో డాక్టరేట్ చేశారని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలోనే ఢిల్లీలోని జేఎన్యూలో వామపక్ష నాయకుడిగా మూడుసార్లు ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ దేశ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడంలో అప్పట్లో సంచలనం సృష్టించిందని, అంతకుముందు పశ్చి మ బెంగాల్, కేరళ వారు మాత్రమే దేశ అధ్యక్షులుగా ఉండే వారని, ఆయన అనుభవం ఆ స్థాయికి తీసుకెళ్లింద న్నారు. జైపాల్ రెడ్డి, సీతారాం ఏచూరి ఉత్తమ పార్లమెంటేరి యన్లుగా గుర్తింపు పొందారన్నారు. దేశంలో లౌకికవా దమే ప్రజాస్వామ్య మనుగడకు శ్రేయస్కరమని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీకి దిశా దశ చూపిన నాయకుడు సీతారాం ఏచూరి అని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులను లౌకిక పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడంలోనూ ఏచూరి పాత్ర ఎనలేనిదని తెలిపారు. జీవితమంతా సిద్ధాంతం కోసం కష్టపడి పార్టీని ఈ స్థాయికి తీసుకొచ్చిన సీతారాం ఏచూరికి చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాధాన్యం పెరిగేలా చేయడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని భావిస్తున్నానని తెలిపారు.

చట్టాల అమలులో కీలక పాత్ర



ఎస్వీకే కార్యదర్శి, మాజీ ఎడిటర్ ఎస్.వినయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాలతో పాటు అన్ని రంగాలపై అవగాహన కలిగిన కామ్రేడ్ సీతారాం ఏచూరిది చట్టాల అమలులోను కీలక పాత్ర పోషించారన్నారు. దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ జెండాను విస్తరించేలా ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. రాజకీయాల్లో ఉంటూ అన్ని పార్టీల నాయకులు, ప్రభుత్వ పెద్దలను ప్రభావితం చేసేలా ఆయన నడవడిక కొనసాగేదని తెలిపారు. ప్రజాశక్తి 25వ వార్షికోత్సవానికి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, అప్పటి ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీని ఒప్పించి వేడుకలకు తీసుకురావడం ఆయన ఔన్నత్యానికి నిదర్శనం అని కొనియాడారు. బీజేపీని నిలువరించడంలోనూ, యూపీఏ ప్రభుత్వంలో చట్టాల అమలులోను, ఉపాధి హామీ పథకాన్ని చట్టంగా మార్చడంలోనూ సీతారాం ఏచూరి కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. విదేశాలు తిరుగుతూ వేలకోట్ల రూపాయలు ఆ పార్టీకి సమకూర్చుతుండడాన్ని ప్రశ్నించిన ఏకైక వ్యక్తి ఏచూరి తెలిపారు. మాట మాట్లాడినా, రాత రాసినా అందరికీ సరళంగా అర్థం కావడమే ముఖ్యమని ఏచూరి దాన్ని ఆచరించేవారని తెలిపారు.

కమ్యూనిస్టుల ప్రాధాన్యం పెరగాలి

ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి 150 కోట్ల మంది హృదయాలను గెలుచుకున్న వ్యక్తి అని, ఆయన మరణాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అట్లాంటి నాయకులు దేశానికి చాలా అవసరమని, కమ్యూనిస్టులు సిద్ధాంతాన్ని విస్తృతపరిచి చట్టసభల్లో ప్రాతినిధ్యం పెంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సొసైటీలో మంచి జరగాలంటే సభల్లో కమ్యూనిస్టులే ఉండాలని ఆకాంక్షించారు.

నిబద్ధతకు నిలువుటద్దం



ప్రముఖ డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ సైదాం తిక పరమైన నిబద్ధతకు నిలువుటద్దం కామ్రేడ్ సీతారాం ఏచూరి అని ప్రముఖ డాక్టర్ మురళీధర్ అన్నారు. సీతారాం ఏచూరి ఎప్పుడు నవ్వుతూనే ప్రతి సమస్యకు పరి ష్కారం చూపేవారని తెలిపారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం ఎప్పుడూ ఉంటుందని కమ్యూనిస్టులతో కలిసి పని చేయాలని గత పదేళ్ల క్రితమే మాజీ మంత్రి చిన్నా రెడ్డితో చర్చించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థి ఉద్యమం నుంచి వచ్చిన కమ్యూనిస్టు నాయకులంతా దేశవ్యాప్తంగా విద్యార్థిల ఉద్యమాన్ని బలోపేతం చేయా లని కామ్రేడ్ సీతారాం ఏచూరితో ఓ సందర్భంగా చర్చిం చామని తెలిపారు. ఆ విషయాన్ని అవగాహన చేసుకున్న ఏచూరి సైదాంతికంగాను మతతత్వ పరంగాను విద్యార్థి దశ నుంచే అధ్యయనం చేయాలన్న దాన్ని అమలు చేయడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.

క్రమశిక్షణకు మారుపేరు



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లా డుతూ దేశంలో ఆకలిని ఆసరాగా చేసుకొని బూర్జువా పార్టీలు ప్రజలను పాలిస్తున్నాయని, ఇలాంటి సందర్భంలో క్రమశిక్షణకు మారుపేరైన కమ్యూనిస్టులే అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు అని తెలిపారు. పేదరికంలో పుట్టిన ప్రతి వాడు కమ్యూనిస్టేనని, సమ స్యలకు ఎదురీదుతో ముందుకెళ్లినప్పుడే ఆనాయకుని సత్తా బయట పడుతుందని తెలిపారు. ఆదర్శభావాలు కలిగిన సీతారాం ఏచూరి లాంటి వ్యక్తి సంస్మరణ సభలను ఒక హాలుకే పరిమితం చేయకుండా ప్రతి విద్యాలయంలో చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆయన రచనలు మాకు ఆదర్శం



సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ దేశ రాజకీ యాలపై ప్రభావం చూపుతూ, ఆయన రాసిన రచనలు తమకు ఆదర్శప్రాయమన్నారు. సామాజిక, లౌకిక, ఆర్థిక ఉద్య మాలకు ఊపిరి పోసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని తెలి పారు. వామపక్షాలకు దిక్సూచిగా మారి ఏచూరి రాజ కీయాలను నడిపే వారిని తెలిపారు. దేశమంతా మత పరమైన అంశం విస్తృత పరుస్తున్నప్పుడు ఆయన మృతి చెందడం కమ్యూనిస్టులకు, దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తిగా సీతారాం ఏచూరి మన మధ్యల లేకపోయినా, కమ్యూనిస్టు భావజాలానికి ఎప్పుడూ చావు ఉండదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కమ్యూనిస్టు భావజాలం తగ్గి మతోన్మాదం పెరుగుతున్న ఈ తరుణంలో ప్రజా చైతన్యం ముఖ్యమని, చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం అవసరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.బాల్‌రెడ్డి వందన సమర్పణ చేశా రు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్య లు పుట్టా ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, ఏ.లక్ష్మి జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏచూరికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

సీతారాం ఏచూరి సంస్మరణ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఎం పార్టీలో విద్యార్థి దశ నుంచి అంచెలంచెలుగా ఎదిగి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారన్నారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.



నివాళర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, సీపీఎం నాయకులు

టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీనం

- రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ- ఆత్మకూరు

ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టీయూసీఐ) లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) విలీనం కానున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ.వెంకటేష్ తెలిపారు. అమరచింత పట్టణంలోని మార్క్స్ భవన్‌లో ఆదివారం టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీనంపై వివిధ ప్రజా సంఘాల జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య వక్తగా సి.వెంకటేష్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సి హనుమంతు, ఇఫ్టు జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఏ.సామెలు, బి.గణేష్, కురుమయ్య మాక్నుల్ హైజరై మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య గత 50సంవత్సరాలుగా కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి, లక్షలాది మంది కార్మికులు, కూలీ రెట్లపై చర్చల ద్వారా కోర్టుల ద్వారా కార్మిక వర్గం కోసం పనిచేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో ఉన్న ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియాలో విలీనం చేయాలనే ఏకాభిప్రాయానికి వచ్చిందన్నారు. ట్రేడ్ యూనియన్ దేశంలో 18 రాష్ట్రల్లో బలం, అత్యధిక సభ్యత్వం కలిగిన యూనియన్ అన్నారు. అక్టోబర్ 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భహిరంగ సభలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీని విలీనం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కురుమన్న, భక్తరాజు, కిష్టన్న, సుబ్బయ్య, గట్టమ్మ, గోవిందమ్మ, సువార్తమ్మ, అలివేల, మాస్లామని, విజయ్, రవి, మైను, సత్యన్న, జిలాని, నాగరాజు, సత్య నారాయణ, ఏబీకే ఐఎస్ జిల్లా నాయకులు వెంకటయ్య, నరేందర్, నాగన్న, రమేష్, చెన్నప్ప, చరణ్, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, బీడీ కార్మికులు, కేజీబీవీ, మున్సిపల్ కార్మికులు, రైస్ అండ్ హమాలీ తదితర కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకుడు

చెరుకు రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -ఆత్మకూర్

అమరచింత మండలం మస్తిపురం గ్రామ కృష్ణవేణి చెరుకు రైతు సంఘం కమిటీని ఎన్నుకు న్నారు. ఆదివారం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పా ఠశాల ఆవరణలో కృష్ణవేణి చెరుకు రైతుల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే.రాజన్న ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు వాసారెడ్డి, సహాయ కార్యదర్శి జీ.రవి, కే.నారా యణ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు చంద్రసే నారెడ్డి, భగవంతురెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బి.రాజు హాజరై ప్రసంగించారు. టన్ను చెరుకు గిట్టుబాటు ధర రూ.4,800 ఇవ్వా లని, రైతుల్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి యాజమాన్యం రైతు సంఘం చర్చల్లో నిర్ణయించిన ధరకే కోతలు వరుసగా కోయించాలని, వేరు పురుగును పూర్తిగా నివారించి పంట నష్టం కాకుండా చూడాలేని, అధిక దిగుబడి వచ్చే విత్తనాన్ని రైతులకి ఇవ్వాలని, చెరుకు డబ్బులు 45 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేయాలని వారు పరిశ్రమ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మస్తిపురం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్ నంగి, ఉపాధ్యక్షులుగా రాజేందర్, జి.మురళీధర్ కోశాధికారిగా శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కే.రాజేష్, ఏ.గోవర్ధన్, సలహాదారులుగా చంద్రసేనారెడ్డి, బాలచం ద్రారెడ్డి, గడ్డల రామన్న, వెంకటన్న, కమిటీ సభ్యులుగా వై.జనార్ధన్, కే .శివన్న, యుగంధర్, టి.శేఖర్, రవి, ముష్టిపల్లె ఆనంద్, గౌని వెంకటన్న, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎన్నికైన గ్రామ కమిటీతో జిల్లా కమిటి సభ్యులు

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ- వీపనగండ్ల

ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ ఆకస్మిక మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం బాలకృష్ణ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కమలేశ్వరరావు, మల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చాపల సాయిబాబా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మండల నాయకులు, సర్దార్, వేణుమాధవ రెడ్డి, జే.నారాయణ, ఎత్తం బాలస్వామి, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిని..

వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుదర్శన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. సుదర్శన్‌రెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కమలేశ్వరరావు, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, గ్రామనాయకులు, వేణు మాధవ్ రెడ్డి, మౌలాలి, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -వీపనగండ్ల

ఆకస్మికంగా మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ కుటుంబాన్ని చిన్నంబావి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు బాలకృష్ణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురు మూర్తి, సీనియర్ మెట్లు, ఆ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | సెప్టెంబర్ 23, 2024 | www.navatelangana.com



ప్రజాస్వామ్య విలువలకు శిఖరం ఏచూరి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- జీవితమే కాదు దేహాన్ని కూడా దేశానికి ఇచ్చిన గొప్ప నేత

నవతెలంగాణ-అచ్చంపేట

ప్రజాస్వామ్య విలువలకు సీతారాం ఏచూరి శిఖరమని, ఆయన మరణం భారత రాజకీయాలకు తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం, విద్యాహక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం లాంటి ఎన్నో ప్రజలకు ఉపయోగపడే పథకాలకు కార్యక్రమాలను రూపొందించడంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారన్నారు. ఎస్ఎఫ్ఐ నుంచి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి వరకు ప్రజల పక్షాన పోరాటంలో చేసిన గొప్ప వ్యక్తి అని వివరించారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రజా ప్రయోజనాల కోసం అలుపెరుగని కుండా కృషి చేసినందుకే దేశవ్యాప్తంగా ఆయనకు నిరాజనం పలుకుతున్నారన్నారు. సంస్మరణ సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, నాయకులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, ఎస్.మల్లేష్, శంకర్ నాయక్, ఆంజనేయులు, నాగరాజు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

24న పట్టుబడ్డ వాహనాల వేలంపాట

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మద్య నిషేధ, ఆబ్కారీ కార్యాలయంలో నాటు సారాయి రవాణా కేసులలో జప్తు చేయబడిన రెండు వాహనాలకు (ఆటో, ద్విచక్ర వాహనం) ఈనెల 24న ఉదయం 11గంటలకు మధ్యనిషేధ జిల్లా అధికారిణి డి.గాయత్రి ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట నిర్వహించనున్నట్లు మద్య నిషేధ, ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ జి.కళ్యాణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వ్యక్తులు తగిన మోతాదులో ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

24న స్వేరోస్ వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలోని పాఠశాలల విద్యార్థులకు స్వేరోస్, విస్డం ఆధ్వర్యంలో ఈనెల 24న వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో ఒక ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేసిన స్వేరోస్ ముఖ్య కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో 'మాద కద్రవ్యాలు వాడకంతో కలిగే దుష్పరి ణామాలు-నివారణ చర్యలు' అనే అంశం పై వ్యాసరచన పోటీ ఉంటుందన్నారు .7 నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొని తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో వ్యాసం రాయొచ్చన్నారు. ప్రతిభ కనబ రిచిన విద్యార్థులకు చక్కని బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోహన్, సంయుక్త కార్యదర్శి మబ్బు రాము, జిల్లా ప్రతినిధి బొల్లె రమేష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెల్వలాంబ మాత ఆలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-వంగూరు

గత నెల 25, 26, 27 28 తేదీలలో శ్రీ గెల్వలాంబత ఉత్సవాలను ఘనం గా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఆలయ హుండీ లెక్కింపగా రూ.1 లక్ష 61 వేల 600 వచ్చినట్లు ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు. అదేవిధంగా ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ నక్కిన మోని శేఖర్, ఉపాధ్యక్షులు అక్కి మురళి గౌడ్, కోశాధికారి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గుడ్లను సుమన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ ఆలయ కమిటీలో సమర్థవంతం గా ఉండి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, జువ్వ కృష్ణయ్య, యాదగిరిరావు, మేడిశెట్టి సురేష్, బాలు, ఎల్ల శ్రీను, పిట్టల రమేష్, ఎర్రవోలు శ్రీను, ప్రకాష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి.. కేసు నమోదు



నవతెలంగాణ-తెలకపల్లి

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారువంగ గ్రామానికి చెందిన సామ నిరంజన్(55) గ్రామంలోని గుండేటి కుంట దగ్గర ఉన్న తన వ్యవసాయ పొలంలో రోజు మాదిరిగా ఆదివారం మిరప తోటకు నీళ్ల పెట్టడానికి వెళ్లి మిరప తోటకు నీళ్ల పెట్టేందుకు కింద పడిపోయిన విద్యుత్ వైరు తీస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య సామ లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మైసమ్మ జాతరకు పెరిగిన భక్తుల రద్దీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ జాతరకు ఈ వారం భక్తుల రద్దీ పెరిగింది. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా గత నాలుగు వారాలుగా భక్తుల రద్దీ తగ్గింది. మైసమ్మ దేవతను భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హుండీ ఆదాయం 1,08,000 రూపాయలు వచ్చిందని మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, మైసమ్మ ఈవో రామేశ్వర శర్మలు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జాతీయ ఉన్నత పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థుల(1998-99) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన సిల్వర్ జూబ్లీ(25ఏళ్లు) వేడుకల్లో పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు అబ్దుల్లా ఖాన్, మురళీధర్ రావు, విజయమ్మ, సత్యం, వహీద్ ఖాన్, రవి, చంద్రశేఖర్, అరుణలను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల, ఉపాధ్యాయులతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వినోద్, మల్లేష్, రాఘవేందర్, సాయిబాబ, విజయ్, మల్లేష్, రాజు, మంజుల, శివలీల, తదితరులు పాల్గొన్నారు.

మైవి త్రి యాడ్స్ పేరుతో మోసం

- కల్వకుర్తి ప్రాంతంలోనే దాదాపు వెయ్యి మంది రూ.12 కోట్ల డిపాజిట్
- అప్పులు చేసి డిపాజిట్ చేసిన వైనం
- లబోదిబోమంటున్న బాధితులు
- బోర్డు తిప్పేసి జైలులో కూర్చున్న నిర్వాహకుడు



నవతెలంగాణ-కల్వకుర్తి

లోన్ యాప్ పేరుతో ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లోన్ యాప్ నిర్వాహకుల మాయమాటలు నమ్మి ప్రజలు బోల్తాపడుతున్నారు. ఇటీవల మైవి త్రి యాడ్స్ పేరుతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి ఆన్‌లైన్‌లో వ్యాపారం మొదలు పెట్టాడు. ఒక వ్యక్తి అందులో ఒక లక్ష 20 వేల రూపాయలు డిపాజిట్ చేస్తే అతనికి మరుసటి నెల నుంచి ప్రతినెల వడ్డీ పేరుతో నాలుగు వేలు చెల్లిస్తామని నమ్మబలికారు. మొదట్లో కొంత మందికి డబ్బులు ప్రతినెల జమ చేశాడు. ఈ ఆన్‌లైన్ స్కీం లో జాయిన్ అయిన వ్యక్తి మరో వ్యక్తిని జైన్ చేపిస్తే అతనికి మరో రూ.2వేలు అదనంగా చెల్లిస్తూ వచ్చారు. ఇలా ఒక్కొక్క వ్యక్తి తన కింద ఐదు నుంచి పదిమందిని చేర్పించారు. కల్వకుర్తి ప్రాంతంలో దాదాపు వెయ్యి మంది బాధితులు ఈ ఆన్‌లైన్ స్కీంలో చేరినట్లు సమాచారం వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సైతం లక్ష 20వేల రూపాయలు పెట్టి ఈ స్కీంలో చేరినట్లు సమాచారం. కల్వకుర్తి ప్రాంతంలో వెయ్యి మంది దాదాపు 12 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసినట్లు తెలుస్తుంది. ఈ ఏడాది మార్చి నెలలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన నిర్వాహకుడు స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయి జైలులో ఉన్నట్లు బాధితులు తెలిపారు. అప్పటినుంచి ఇదిగో వచ్చే.. అదిగో వచ్చే అంటూ కొంతమంది బాధితులకు మాయ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని పలువురు వాపోయారు.

కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి దాదాపు 100 మందిని ఈ స్కీంలో చేర్పించినట్లు సమాచారం. అతనిని వెళ్లి మా డబ్బులు ఎప్పుడు వస్తాయంటూ బాధితులు ప్రశ్నించడంతో అతని నుంచి ఎలాంటి స్పష్టమైన సమాధా నం రావడం లేదని పలువురు వాపోయారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారు ఈ ఆన్‌లైన్ స్కీంలో చేరినట్లు సమాచారం. అచ్చం పేట నియోజకవర్గానికి చెందిన వందలాదిమంది ఈ స్కీం లో చేరి మోసపోయినట్లు తెలుస్తుంది.

ఆన్‌లైన్ స్కీంలో చేరిన బాధితులు బయటకి చెప్పుకో లేక లోలోన కుమిలిపోతున్నారు. ఇలాంటి ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరి స్తున్నప్పటికీ ప్రజలు మాత్రం మోసపోతూనే ఉన్నారు.

కోట్లాది రూపాయలు అమాయక ప్రజల వద్ద ఆన్‌లైన్‌లో వసూలు చేసిన తమిళనాడు వ్యాపారి దర్జాగా జైలులో కూర్చుని ఉండగా అప్పులు చేసి డిపాజిట్ చేసిన బాధితులకు మాత్రం కంటిమీద కునుకు లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వేల కోట్లకు పైగా మోసం జరిగినట్లు పలువురు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎమ్మెల్యే కృషితో..

రూ.17.60 కోట్లు మంజూరు

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో రూ.17.60 కోట్లు మంజూరు అయ్యాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూములు సేకరించినప్పటికీ గత పదేళ్లుగా రైతులకు నష్టపరిహారం అందకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు.

అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని భూ నిర్వాసితులు కలిసి నష్టపరిహారం గురించి వినతిపత్రాలు అందజేశారు. దీంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరి చేయించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. మాడుగుల, ఆమనగల్లు మండలాలలోని వివిధ గ్రామాలలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన డీ-82 ఉపకాల్వలో రైతులు భూములు కోల్పోయారు.

గత ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యం వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే కావ డంతో రైతులకు నిధులు మంజూరు అయినట్లు అధికార పార్టీ నాయకులు తెలిపారు. రూ.17.60 కోట్లు ఇటీవల రైతుల ఖాతాలో జమ అయ్యాయి. ఎంతో చొరవ తీసుకొని భూములు కోల్పోయిన రైతు లకు నష్టపరిహారం చెల్లించే విధంగా కృషిచేసిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

టీఎన్జీవో కార్యవర్గ సభ్యులను సన్మానం



నవ తెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి తాలూకా టీఎన్జీవో నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎన్జీవో అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రమోద్ కుమార్, మాజీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగం తో పాటు కార్యవర్గ సభ్యులకు శాలువా కప్పి సన్మానం చేశారు. అంతకుముందు వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవో నూతన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమేష్, ప్రసాద్, మల్లేష్, ఫయాజ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో సంక్షేమ భవన్‌ను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుష రాములు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఛలో సంక్షేమ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు తెలిపారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఛలో సంక్షేమ భవన్ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పటికీ సంక్షేమ వసతి గృహాల దుస్థితి ఏ మాత్రం మారడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. 2017లో మెస్ చార్జీలు పెంచి ఇప్పటివరకు పెంచలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 3 లక్షల 30 వేల మంది విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల లో నివసిస్తున్నారని గుర్తు చేశారు. వసతి గృహాలలో మౌలిక వసతులు, సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి మెస్‌ఛార్జి రూ.2,500 పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 858 వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, నాయకులు గణేష్, కురుమయ్య, మంత్రి వెంకటయ్య, చంద్రయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న నిత్యవసర సరుకుల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం అందడం లేదని కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల యొక్క కడుపులను మాడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్లో అపరిశుభ్రత రాజ మేలుతుందని విషపురుగులు హాస్టల్లోకి ప్రవేశించి విద్యార్థులకు హాని తలపెడుతున్నాయని వీటిని నివారణకు చర్యలు తీసుకోవాలని అలాగే పెరిగిన ధరల ప్రకారం 2500 రూపాయలు మెస్ చార్జీలు పెంచాలని హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టల్ అద్దె భవనాలుగా కొనసాగుతున్నాయని వీటికి శాశ్వత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.



తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా గ్రౌండ్‌లో తైక్వాండో(కరాటే) విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. ఈ బెల్ టెస్ట్‌లో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పుంసే, పంచెస్, కిక్స్, బ్లాక్స్ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు పొందారు. హార్దిక్ గౌడ్, అశ్విత, సాయి మనస్విని, సాయి మనోజ్ఞ, సాయి మోక్ష, సాయి సుమేధ, వెంకటలక్ష్మి, యశస్విని, మహన్వి, ఇషాన్వి, దివిజ, మహేష్, అర్జున్ ఎల్లో బెల్ట్ సాధించారు. అక్షర, శృతిక, ప్రణీత్, దేవాన్ష్, బీమ్ సందేశ్ ఎల్లో వన్ బెల్ట్ సాధించారు. రితిక గ్రీన్ బెల్ట్ సాధించించారు. ఈ కలర్ బెల్ట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ తెప్ప శ్రీను, జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ ఏ.రవి కుమార్, జిల్లా ట్రెజరర్ స్వాతి మాస్టర్ విద్యార్థులకు బెల్ట్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్బెల్టర్స్ ఏ.మణికంత, విగ్నేష్, జస్వంత్, మెగావాత్ శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు డిమాండ్ చేశారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల సంఘాల నాయకులతో కలిసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న దళిత మహిళ సునీతపై గత నెల 24వ తేదీన దొంగతనం నేపంతో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి దాడి చేసి చిత్రహింస లకు గురిచేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. డిటెక్టివ్ ఎస్ఐ రాంరెడ్డి తోపాటు ఐదుగురు పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు జగన్, కుర్మయ్య, మాధవులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జేఏసీ నాయకులు కానుగుల జంగయ్య, నాయకులు మల్లేష్, మహమూద్, రజక సంఘం నాయకులకు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఆదివారం చిన్నారులకు సత్య సాయి బాలవికాస్ తరగతులు



నవతెలంగాణకందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చిన్నారులకు బాల వికాస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు 1963లో సూచించిన విధంగా చిన్నారులకు 6 నుండి 9, 10 నుండి 12ఏళ్ల చిన్నారులందరికీ ప్రత్యేకంగా పాఠ్యాంశ ప్రణాళిక ప్రకారం బాల వికాస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు బాల వికాస్ గురువు కటకం రాఘవేందర్ తెలిపారు. ఆదివారం మార్కెట్ యార్డులో బాలవికాస్ తరగతులకు హాజరైన చిన్నారులు ప్రత్యేకంగా ఆటలపాటుతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాబ వారు సూచించిన విధంగా చిన్నారులలో మానవత విలువలు,భక్తి ఆధ్యాత్మికత, క్రమశిక్షణ, ప్రేమా, సేవ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఆదివారం బాలవికాస్ గురు వులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల వికాస్ తరగతులు సాయి మందిరం, మార్కెట్ యార్డ్, గ్లోబల్ స్కూల్, శ్రీనగర్ కాలనీలతో ఎండబెట్ల, ఉయ్యాలవాడ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 300మంది విద్యార్థులకు పైగా పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు రాఘవేందర్, కొండూరు లలిత, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో.. సత్యసాయి నిత్యాన్న ప్రసాద పంపిణీ

- ప్రతిరోజు 150 మంది రోగి సహాయకులకు ఉచిత అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-కందనూలు

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు సూచించిన విధంగా నాగర్‌కర్నూల్ సత్యసాయి సేవా సమితి, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి నిత్యాన్నదానం పథకంలో భాగంగా జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రతిరోజు 150 మంది వరకు రోగి సాయకులకు భగవాన్ సత్యసాయి అన్న ప్రసాద వితరణ ఉచితంగా చేస్తున్నట్లు కన్వీనర్ హకిం ప్రసాద్ తెలిపారు. ఆదివారం 130 మంది భోజనం స్వీకరించారని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30గంటల నుండి 2గంటల వరకు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్సల నిమిత్తం వచ్చిన రోగి సహాయకులకు ప్రత్యేకంగా అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజు సాయి భక్తులు సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎలిమే ఈశ్వరయ్య, సాయిప్రకాష్, మన్నెపు రెడ్డి, బొడ్డు స్వామి, ఇరువెంటి బాలయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఈత కోసం వెళ్లి కొట్టుకుపోతున్న..
యువకులను కాపాడిన మత్స్యకారులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా నది అగ్రహారం దగ్గర గల కృష్ణానదిలో ఆదివారం కావడంతో నది జలాలను చూసేందుకు వెళ్లి ఈత కొడుతున్న గద్వాల లోని బీసీ కాలనీకి చెందిన ముగ్గురు యువకులు కృష్ణానది నది ప్రవాహానికి కొట్టుకు పోతుండగా గమనించిన మత్సకారులు రెండు బోట్ల ద్వారా యువకులను కాపాడి బయ టకి తీసుకు వచ్చారు. మత్సకారులు సంఘటన స్థలంలో లేకుంటే నదిలో యువకులు గల్లంతు అయ్యే అవకాశం ఉండేదని ప్రత్యక్ష సాక్షి బాలు తెలిపారు. నీటి ప్రవాహంలో సరదాకి ఈతకి పోయి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని యువకులను మత్స్యకారులు, గ్రామస్తులు హెచ్చ రించారు. సాహసం చేసి కాపాడిన నది అగ్రహారంకు చెందిన మత్స్య కారులు శివ, ధర్మరాజు, గోపాలకృష్ణ, రాములను పలువురు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- పాఠశాలకు మైక్ సెట్ వితరణ



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలోని ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో 2004 2005 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఈ సమావేశానికి వారికి బోధించిన ఉపాధ్యాయులు ప్రత్యేకంగా హాజరయ్యారు అనంతరం వారు చదువుకున్న పాఠశాలలో వారి యొక్క తీపి గుర్తు ఉండాలని పాఠశాలకు డొనేషన్ కింద ఇరవై ఒక్కవే విలువచేసే మైక్ సెట్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు అనంతరం వారికి బోధించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరు ఎప్పుడు ఇలాగనే సుఖసంతోషాలతో మంచిగా ఉండి కలిసిమెలిసిగా అన్నదమ్ములుగా ఉండాలని వారికి ఉపాధ్యాయులు తెలియజేశారు మీరు చదువుకున్న పాఠశాలను మీరే మంచిగా చూసుకోవాల్సిన బాధ్యత మీ పైనే ఉంటుందని వారన్నారు మిమ్మల్ని చూసి ఇంకొక బ్యాచ్ తెచ్చుకోవాలని ఉపాధ్యాయులు తెలియజేశారు కార్యక్రమంలోని పూర్వ ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి భాస్కర్ కృష్ణయ్య నరసింహులు నగేష్ బాబు జాఫర్ చంద్రశేఖర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



నవతెలంగాణ - గట్టు

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయ కులుకోరారు. కేటీదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన కర్రెప్ప, లక్ష్మమ్మల కుమార్తె ఇందిర మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి రెండు రోజుల క్రితం చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. ఆదివారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రా మంలో ముగ్గురు యువకులు అమ్మాయి వెంటపడి పొలం దగ్గర లైంగికంగా దాడి చేయ డమే గాక బెదిరింపులకు పాల్పడ్డారని , ఇందిర చెల్లెలు అడ్డుపడితే చంపుతామని బెదిరించారని కుటుంబ సభ్యులు వారికి వివరించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ పోలీ సులు నిష్పక్షపాతికంగా లోతైన విచారణ జరిపి నిందితులపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జిల్లాలో వరుస సంఘటనలు జరగడమే కాక 19 సంవత్సరంలోపు యువకులు పెడ దారిన బట్టి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఇలాంటి చర్యలకు పాల్ప డుతు న్నారని వీటన్నిటి పై పోలీసులు దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు ఖండించడమే కాక ఇట్లా ంటి వాటిని ప్రోత్సహించకూడదని,ప్రజలను రక్షించాల్సిన కొందరు నాయ కులు నేర స్తులకు భద్రత కల్పిస్తున్నారని ప్రజల్లో అపోహ ఉందని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయ కులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, వన్నప్ప,రేణప్ప, భీమన్ గౌడ్,దస్తగిరి గౌడ్ రామాంజనేయులు, బంగి పరుష, అంజి, దొడ్డన్న తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

వాహనదారులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఆదివారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని పేర్కొ న్నారు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించు కోరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకేప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లా డరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్, హెచ్జి ఆంజనేయులు వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్ట్ల ప్రదానం



మక్తల్ : మక్తల్లో డ్రైగన్ షోటో ఖాన్ కరాటే - డు - స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో కరాటే విద్యార్థినీ విద్యార్థులకు గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కన బర్చిన వారికీ ఎల్లో , గ్రీన్ , ఆరెంజ్ ,బ్లూ , మెరూన్, బ్రౌన్ బెల్ట్లను అందజేశారు. కరాటే వ్యవస్థాపకులు సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జా మినర్ అంబ్రేష్, వైస్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్లు మాట్లాడుతూ . ఈ కరాటే (ఎస్.జీ.ఎఫ్) స్కూల్స్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్లో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సలాం బిన్ ఉమర్, చీఫ్ఎగ్జామినర్ అంబ్రెష్, కరాటే వైస్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎం.డీ.సలీం, గోల్డెన్ పెయింట్ షాప్ వ్యాపార వేత్త మహమ్మద్ హాజీ బాబా, మక్తల్బ్లాక్ బెల్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టు ఫోరం ..
రాష్ట్ర చైతన్య సభను విజయవంతం చేద్దాం

- దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిడ్

ధరూర్ : తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ సెప్టెంబర్ 27 శుక్రవారం రవీంద్ర భారతిలో నిర్వహి ంచడం జరుగుతుందని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోవు జాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని, దళిత జర్నలిస్టులకు అభయ అస్తం పథకం కింద రూ.12 లక్షలు ఇవ్వాలని, ప్రతి జిల్లాకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని పత్రిక నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేషన్ పదవులు కేటాయించాలని, దళిత జర్నలిస్టులు అకాల మరణం చెందితే పది లక్షల ఎక్స్గ్రేషన్ చెల్లించాలని అన్నారు. దళిత జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, నిరుద్యోగ భృతి రూ.5000 చెల్లించాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైతన్య సభ రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 27న శుక్రవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన హక్కులను సాధించుటకు దళిత జర్నలిస్టులు వేలాదిగా తరలివచ్చి చైతన్య సభను విజయవంతం చేయాలని కోరారు.

పల్లెలెరుగని 'పల్లెవెలుగు' బస్సు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు, విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- బస్సు సౌకర్యం కల్పించాలని పలు గ్రామాల ప్రజల వేడుకోలు

నవతెలంగాణ - గట్టు

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఇప్పటి వరకూ పలు గ్రామాలకు పల్లెవెలుగు బస్సు సౌకర్యానికి నోచుకోకపోవడం గమనార్హం. కొన్ని గ్రామాలకు ప్రధాన రహదారులు సైతం సక్రమంగా లేవు. గట్టు మండ లంలోని తారాపురం, జోగానుగట్టు, ఎల్లం దొడ్డి ,మల్లంపల్లి ,లింగాపురం , చిన్నోనిపల్లి , శంకర్నగర్ , పెంచికలపాడు తదితర గ్రామాలు ఇప్పటివరకు బస్సు సౌకర్యానికి నోచు కోవడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. గ్రామాలలో కేవలం ఐదో తరగతి వరకు మాత్రమే విద్యా బోధన కొనసాగుతుంది. కొన్ని గ్రామాలలో ఏడవ తరగతి వరకు కొనసాగిస్తున్నారు.ఉన్నత చదువుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిందే. దీంతో గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆడపిల్లలు చదువు మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి దాపురించింది. బస్సు సౌకర్యం లేకపోవడంతో పాఠశాల, కళాశాలలకు సరైన సమయానికి చేరుకోని పరిస్థితి. దీంతో ప్రయాణికులు , విద్యార్థులు నానా ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవేళ పై చదువులు చదవాలంటే వేరే పట్టణానికి గద్వాల , ఐజ , వనపర్తి , మహబూబ్నగర్ హైదరాబాద్ పట్టణాలకు వెళ్లి అక్కడే హాస్టల్లో ఉండి చదువుకోవాల్సిన పరిస్థితి. దీతో విద్యార్థి తల్లిదండ్రులు చదివించే సోమత్ ఉన్నవారు మాత్రమే పట్టణాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి. నిరు పేద విద్యార్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయి స్తుండ డంతో విద్యార్థులకు ఆర్థిక పరిస్థితులతో చదువును మధ్య లోనే మానేసే పరిస్థితులు లేకపోలేదు. బస్సు ఉదయం సాయంత్రం వస్తే పాఠశాల, కాలేజీకి వెళ్లి ఉదయం వెళ్లి సాయంత్రం వచ్చేవాళ్లమని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్సు అనే పథకం ఏర్పాటు చేసినప్పటికీ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఈ పథకం అమలు కావడం లేదని ఆయా గ్రామల మహిళలు వాపోతున్నారు. అంతేకాకుండా గట్టు మండలం కర్ణాటక రాష్ట్రానికి అతి దగ్గరలో ఉందని, ఎక్కువగా రాయచూర్ టు కర్నూల్ కర్ణాటక బస్సులు మాత్రమే తిరుగుతున్నాయని పేర్కొ న్నారు. తెలంగాణ బస్సులు ఒకటో రెండో నడిపి స్తున్నట్లు మహిళలు, విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు ఆయా గ్రామాలను సంద ర్శించి బస్సు సౌకర్యం నోచుకోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



బస్సు సౌకర్యం కల్పించాలి..



మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొ వాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్ ఏర్పాటు చేసినప్పటికీ పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఫ్రీ బస్సుకు నోచుకోని పరిస్థితి నెలకొంది.అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.

- ఏ నర్మద , ఐద్వా జిల్లా కార్యదర్శి

సెమినార్ విజయవంతం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీ జే ఏ సీ కార్యాలయంలో సంస్థ జిల్లా కొకన్వీనర్ డీ. హనుమంతు అధ్యక్షతన జరిగిన సెమినార్ విజయవంతమైంది. ప్రజాస్వామ్యం - జర్నలిజం, నూతన క్రిమినల్ చట్టాలు- దేశ అవసరాలు అనే అంశాలపై వక్తలుగా ఎంఏ సత్యనారాయణ, ఎండీ. ఇక్బాల్ పాషా సభను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి వెన్నెముక కావాల్సిన జర్నలిజం అభద్రతలో చిక్కి అల్లాడే పరిస్థితులు దాపురించాయని అన్నారు. ఇది దేశ అభివృద్ధి, భద్రతకు పొంచి ఉన్న ముప్పును సూచిస్తుందని, చరిత్ర పొడ వునా జర్నలిజంపై హింస పైచేయిగా కొనసాగుతున్నదని రుజువు చేస్తున్నదని అన్నారు. నిజాలు నిర్భయంగా రాస్తున్న ందుకు ప్రాణాలు పోగొట్టుకుంటున్న పత్రికా విలేఖరుల ఉదంతాలను షోయబుల్లా ఖాన్ నుంచి గౌరీలంకేష్ దాకా వివరించారు. ఇటీవల రూపొందిన జులై 1 నుంచి అమలులోకి వచ్చిన మూడు భారతీయ నూతన క్రిమినల్ చట్టాలు కోర్టుల్లో లక్షలాదిగా పేరుకు పోయిన పెండింగ్ కేసుల సమస్యను మరింత జటిలం చేసేవిగా ఉన్నాయని, పౌరులను పాలితుల స్థాయికి దిగజార్చి, బాధ్యతలకే పరిమితం చేసి రాజ్యాంగం కల్పించిన హక్కులను నిర్వీర్యం చేసేవిగా, అణచివేతను తీవ్రం చేసేవిగా, పోలీసులకు అపరిమిత అధికారాలను కట్టబెట్టేవిగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని, విస్తృత చర్చ లేకుండానే అనేక స్థాయిల్లో చర్చించామని బుకాయించి ఆధారాబాదరాగా ఎన్నికల క్లిష్ట సమయంలో వర్షాకాల పార్లమెంట్ సెషన్ చివరిరోజు చర్చకు తావులేకుండా ప్రవేశపెట్టి, శీతాకాల సమావేశల్లో పార్లమెంటు భద్రత అంశంపై చర్చ సందర్భంలో ఉభయ సభల నుంచీ 146 మంది ప్రతిపక్ష సభ్యులను బహిష్కరించి ఆమోదనికి ప్రయత్నించి 2వ బిల్లును ఉపసంహరించుకొని డిసెంబర్ 19న మళ్లీ మూడు చట్టాల రెండో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవ ఆమోదం చేసుకొని రాష్ట్రపతి సంతకంతో గజిట్లో ప్రచురించి జులై 1, 2024 నుంచి అమలులోకి వస్తుందని ఫిబ్రవరి 24న నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. చట్టాల రూపకల్పనలో విశాల దృక్పథమే ఉంటే.. విస్తృత, సమ గ్ర చర్చ జరుగకుండా ప్రతిష్టాత్మక దేశ ముఖ్య చట్టాల అమలులో ఇంత ఆదరాబాదిరి తొందర ఎందుకో అర్థం కాదనీ అన్నారు. ఆచరణలో అసలు సారం అర్థమవక పోదనీ.. నిజానికి ఇప్పుడు దేశం ఎదురుకుంటున్న అదుపులేని నిత్యావసరాల ధరలూ, మహిళలపై పెచ్చరిల్లు తున్న హింస, విదేశీ స్వదేశీ కార్పొరేట్ శక్తుల కు దేశ వనరుల తరలింపు, లాభదాయక ప్రభుత్వరంగా సంస్థల అమ్మకాలూ, నిరుద్యోగం, వ్యవసాయరంగ సంక్షోభం, రైతు ఆత్మహత్యలూ తదితర తక్షణ సవాళ్లకు పరిష్కారాలు వీటి ద్వారా లభిస్తాయా అని ప్రశ్నించారు. నూతన క్రిమినల్ చట్టాలు - దేశ అవసరాలు అంశంపై ఎండీ. ఇక్బాల్ పాషా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, కార్యవర్గ సభ్యుడు నర్సింహా, సీఎల్సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, రైతు సంక్షేమ సమితి కృష్ణయ్య గోవిందు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బాబు, రహేమతుల్లా, సాదతుల్లా, రచయిత, కవీ జానజ్వాల, నాగేశ్వరా చారి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్యూ అర్థశతాబ్దీ ఉత్సవాలను జయప్రదం చేయండి

- పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు హలీంపాషా



ధరూర్లో..

నవతెలంగాణ - ధరూర్

పీడీఎస్యూ అర్థశతాబ్దీ ఉత్సవాలను జయప్రదం చేయాలని పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు హలీంపాషా కోరారు. ఆదివారం ధరూర్ మండల కేంద్రంలో బీసీబాలురు వసతి గృహంలో పీడీ ఎస్యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభల పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కోట్లాది మందిలో చలనాన్ని అందించి పోరుబాటలో నడిచిన సంస్థ పీ.డీ.ఎస్.యూ అని అన్నారు. ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూని వర్సిటీలో జార్జ్ రక్తంతో తడిసిన బిగి పిడికిలి పతాకం జే.సీ.ఎస్.ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోల శంకర్, స్నేహలత, రంగవల్లి, రమణయ్య, సాంబయ్య తదితరుల త్యాగాల చరిత్రతో విద్యార్థి ఉద్య మాన్ని ఉధృతం చేసిన పీ.డీ.ఎస్.యూ కోట్లాది విద్యార్థులకు మార్గదర్శి అయ్యిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్య మాలు కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం పీ.డీ.ఎస్. యూ అని అన్నారు. ఈ దేశంలో పేదలు అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్యను అందించాలని, విద్యార్థి ఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు. అక్టోబర్ 24న జరిగే ఠాగూర్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయిలో హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, వి ద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే సభకు విద్యార్థులు, పూర్వ, ప్రస్తుత పీడీఎస్యు నాయకులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, సభను విజయవంతం చేయాని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు ప్రకాష్, అనిల్, వినయ్, జీవన్, నందా, గౌతమ్, కార్తీక్ శివకృష్ణ, అవినాష్, వినయ్, పరశురాం, అక్షిత్, దిలీప్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ఆవరణలో 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభ కు సంబంధించిన వాల్పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ మండల అధ్యక్షుడు చందు మాట్లాడుతూ హైదరాబాద్లో సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పీడీఎస్యూ యాభై వసంతాల స్వర్ణోత్సవ సభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో పేదలకు నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హైస్కూల్ నుంచి యూనివర్సిటీల స్థాయివరకు విద్యను ప్రైవేట్, కార్పొరేట్ ,సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడంతో విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా పీడీఎస్యూ ఉద్యమిస్తుందని అన్నారు. హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి విద్యార్థి అమర వీరుల స్ఫూర్తితో నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా నాయకుడు సుమంతు, రాజు, నరేంద్ర , మలేష్ తదితరులు పాల్గొన్నారు.



మల్దకల్లో..

దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ పర్యవేక్షణలో కొనసాగే భరోసా -సొసైటీ పర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ను జిల్లాలో పోలీస్ శాఖ అధ్వర్యంలో నడపబడుతున్నదని జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాస రావు తెలిపారు. అందులో కాంట్రాక్ట్ బేస్ కింద వివిధ పోస్టులలో పనిచేయుటకు జిల్లాలో అర్హత గల మహిళలు కింద సూచించిన లింక్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. అర్హత గల మహిళలు womensafety-wing.telangana.gov.in/careersలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కాంట్రాక్టు కింద ఒక సంవత్సరం పాటు ఈ పోస్టులకు నియమించబడి తదనంతరం సంవత్సరానికి ఒక సారి వారి నియామకాన్ని పొడగించడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - మక్తల్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్రాజ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. పదివేల వేతనం చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలను పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. మాగనూరు మండల మధ్యాహ్న భోజన వర్కర్లకు గత ప్రభుత్వం పెంచిన రూ. 2000ల వేతనం ఇప్పటివరకు చెల్లించలేదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ పై అధికా రులతో మాట్లాడి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, మాగనూరు మండల అధ్యక్షురాలు ప్రమీల, లక్ష్మీదేవమ్మ, మంగమ్మ, లక్ష్మి, శంకరమ్మ కృష్ణ మండల అధ్యక్షురాలు మహిముధ, ఉమాదేవి , వెంకటమ్మ , నరసమ్మ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజ్ఞా వికాస్ తెలంగాణ వారు నిర్వహించిన వివిధ పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంగ్లీష్ ,తెలుగు భాషలలో వేరువేరుగా నిర్వహించిన మాతృ భూమికి, జాతీయ నాయకులకు, దేశ సరిహద్దుల్లో సైనికులకు కృతజ్ఞతలు అనే అంశాలపై వ్యాసరచన ఇంగ్లీషులో జిల్లా ప్రథమ బహుమతి లావణ్య, ద్వితీయ బహుమతి జీ.మీనాక్షి, తెలుగులో సాయి సౌజన్య కు జిల్లా ప్రథమ బహుమతి, సోను కు చిత్రలేఖనం లో జిల్లా ద్వితీయ బహుమతి పొందినందుకు చిన్న జీయర్ స్వామిజీ నగదు, ప్రశంస పత్రంలను శనివారం రాత్రి జీయర్ స్వామి ఆశ్రమంలో అందచేశారు. బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు శేషమ్మ, కవిత, గోపాల్ రెడ్డి, సురేంద్రనాథ్, మురళీధర్, కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప, ఉపాధ్యాయులు అమీనా, హెచ్. నర్సింహా, సునీల్ రెడ్డి, సురేందర్ గౌడ్ తదితరులు అభినందించారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

మాగనూర్ : రాష్ట్ర శాఖ పిలుపు మేరకు.. బీజేపీ మాగనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మాగనూర్ మండలంలోని వడ్వాట్, అమ్మపల్లి గ్రామాల 102.103.104.వ బూత్లలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ్ల లక్ష్మీకాంత్రెడ్డి ప్రారంభించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేకర్గౌడ్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు రవికుమార్ , సీనియర్ నాయకులు జయనంద్రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. భారతీయ జనతా పార్టీలో చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నారాయణ , మండల ప్రధాన కార్యదర్శి అశోక్గౌడ్, మాగనూర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు అశోక్, బూత్ కమిటీ అధ్యక్షులు వడ్వాట్ , అమ్మపల్లి గ్రామ సీనియర్ నాయకులు కిష్టప్ప, గుంటగారి నర్సింలు, బీజేవైఎం నాయకులు నరేందర్, ప్రవీణ్, శివ, గణేష్ పాల్గొన్నారు.